**ఆధునిక జీవిత లక్షణం 'స్పీడ్!' ఈ 'స్పీడ్' ఎక్కడికి తీసుకెళుతుందో పాల్గొనేవారు ఆలోచించలేరు. పాల్గొనని వారు ఆలోచించీ లాభం?**

సుభద్రకు అలవాటుగా అయిదు గంటలకే మెళకువ వచ్చేసింది.

నిద్రమత్తు కళ్ళకు ఎదురుగా టేబిల్ మీదనున్న మల్లెపూల దండలు మసగ్గా కనుపించాయి.

డి.యీ.వో.గా రిటైరయిన తనని వుద్యోగపు సమస్యలు మరి వేధించవు.

జిల్లాలోని పాఠశాలల తణిఖీలు, విద్యా వ్యవహారాలు, కేంపులు యింక ఏ బాదరబందీ లేకుండా యింటిపట్టున వుండవచ్చును.

తన ఆలోచనలకు తనకే నవ్వు వచ్చింది. అరవై ఏళ్ళ రామారావూ, ఏభై అయిదేళ్ళ తనూ యౌవన కాలమంతా ఉద్యోగాలను బట్టి చాలాకాలం వేరు వేరు ప్రదేశాలలోనే వుండేవారు.

అయిదారేళ్ళ క్రితం భర్త ప్రాక్టీసు చేస్తున్నవూరికి బదిలీ చేయించుకొంది.

అప్పటినుంచీ తనను రిటైరయ్యేవరకూ అదే వూళ్ళో స్థిరంగా వుంచేరు.

న్యాయవాది అయిన భర్త ఒకచోట స్థిరంగా వుండి యిల్లు కట్టుకోవటంలో పిల్లలు ముగ్గురూ తండ్రి దగ్గరే పెరిగారు.

ఇంజనీరింగ్ అవగానే వాసు భిలాయ్‌లో స్థిరపడిపోయాడు.

రెండో వాడు రవిచంద్ర ఫిజిక్స్‌లో రిసర్చి చేయడానికి కెనడా వెళ్ళి రెండేళ్ళు కావస్తోంది.

కడసారపుది విజయ మెడిసిన్ చివరి సంవత్సరంలోకి వచ్చింది.

సుభద్ర లేచి కూర్చుంది.

రామారావు భార్యవైపు చూసి అన్నాడు: "అప్పుడే లేచి ఏం చేయాలి. హాయిగా రెస్టు తీసుకో."

సుభద్ర మళ్ళా కళ్ళు మూసుకుంది. అలవాటు లేక నిద్ర రాలేదు.

ప్రొద్దుటే ఆదరాబాదరాగా లేవటం — ఏ ఫైల్సో చూసుకోవటం - లేదా ఏ కేంపుకో ప్రయాణం అవుతూనో ఉదయం తీరిక లేకుండా పోయేది.

లేచి మొహం కడుక్కొని వంటింట్లోకి వచ్చింది. అప్పుడే లేచిన లక్ష్మి నెమ్మదిగా అంది :

"ఈ రోజు అప్పుడే లేవరేమోనని డికాక్షన్ తీయలేదు. ఒక్క నిముషంలో కాఫీ తెస్తాను."

ముందు వసారాలో పడక కుర్చీలో కూర్చుంది సుభద్ర.

లక్ష్మి వేడి వేడి కాఫీ తెచ్చిపెట్టింది.

ఎనిమిదయితేకాని పేపరురాని ఈవూరు తనకి ఎప్పుడూ నచ్చదు.

కాఫీతాగి స్నానంచేసి వచ్చినా ఇల్లంతా నిశ్శబ్దంగానే వుంది.

భర్త ఎనిమిదింటికి కానీ లేవడు. రాత్రి పొద్దు పోయేవరకూ క్లబ్బులో గడిపి పగలంతా కేసులూ, సాక్షులూ అంటూ రోజు గడిపేస్తాడు రామారావు.

విజయ లేచినట్లుంది "లక్ష్మీ! కాఫీ" అని అరుస్తోంది.

రాత్రి ఏ రెండు గంటల వరకో చదివి ప్రొద్దుట ఆలస్యంగా లేచి, ఆదరా బాదరాగా తయారయి మెడికల్ కాలేజికి పరుగెడుతుంది కూతురు.

సాయంత్రం సినిమాలూ, స్నేహితులూ అంటూ క్షణం యింట్లో నిలవదు.

చదువులో ఎప్పుడూ మెరిట్‌లో రావటంవలన స్నేహితులతో ఎంత కాలం గడిపినా విజయను తండ్రి ఏమీ అనడు.

సుభద్రను ఒక్కసారిగా భరింపలేని ఒంటరితనం ఆవరించింది.

భర్త దినచర్యలోకాని, కూతురి దైనందిన కార్యక్రమంలోకాని తన ప్రమేయం ఏ మాత్రం లేనేలేదు.


ఇన్నేళ్ళూ ఉద్యోగపు వత్తిడులలో కాలం గడిపివేసిన తనకు ఈరోజు హఠాత్తుగా తిరునాళ్ళలో తప్పిపోయిన పిల్లలా మనస్సంతా అలజడిగా వుంది.

రామారావు వచ్చిదగ్గర్లో కూర్చున్నాడు. "లేడీస్ క్లబ్‌లో చేరు సుభద్రా! పొద్దు పోతుంది."

సుభద్ర తలెత్తి భర్తను చూసింది.


తనకు మహిళా సంఘాలన్నా, క్లబ్బులన్నా విపరీతమైన చిరాకు.

ఆ విషయం రామారావుకీ తెలుసు.



# ఈ వేస్తున్న అడుగు ఎటు?

నండూరి సుశీలాదేవి




సుభద్ర నెమ్మదిగా అంది : "ఇంట్లో హాయిగా వుండాలని ఎన్నేళ్ళనుంచో నా కోరిక. ఇన్నాళ్ళకు ఆ విశ్రాంతి లభించింది."

రామారావు కళ్ళల్లో అరసెకను కాలం సానుభూతి తళుక్కుమంది.

నెమ్మదిగా అన్నాడు:

ఈ విశ్రాంతి భరించడం అంత తేలికయిన విషయం కాదు సుభద్రా! ఏమయినా నీ యిష్టం."

విజయ కాలేజికి వెళ్ళిపోయింది.

పదకొండు అవుతుంటే రామారావు కోర్టుకి వెళ్ళిపోయేడు.

ఇంట్లో లక్ష్మి. తానూ మిగిలేరు.

వంట అయిందని లక్ష్మి పిలిచినా భోజనానికి వెళ్ళబుద్ధి కాలేదు.

చేతి కందిన నవల చదువుతూ కూర్చుంది.

ఎప్పటికో లక్ష్మి తిరిగి పిలిచింది.

భోజనం చేస్తుంటే కూరలో ఉప్పు ఎక్కువగా వుందనిపించింది. సాంబారులో పప్పు మాడినట్లు అనిపించింది.

ఇన్నేళ్ళనుంచి తను తీరిగ్గా ఎప్పుడూ భోజనం చేయలేదు.

ఎప్పుడూ హడావుడి.

అదే కంగారులో విజయా, రామారావూ తినేస్తూ వుండి వుంటారు.

తానుమాత్రం చేసే పనేముంది?

లక్ష్మిని మాటిపించేస్తో

వెలువడింది! వెలువడింది!

'గోరింటాకు' చిత్రకథా మాతృక

కె. రామలక్ష్మి రచన

రావుడు

వెల : రు. 8–00

ప్రతులకు :

దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
విజయవాడ-2.

దేశీ బుక్ హౌస్,

నారాయణగూడ, హైదరాబాద్-29.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స లదు.

ప్రాస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA

తెల్ల వెంట్రుకలు

భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన మా ప్రత్యేకమైన సువాసనగల నూనె వాడినందువల్ల తెల్లని లేదా నెరసిన వెంట్రుకలు నల్లగా మారనిచో సొమ్ము వాపసు చేయబడును. మూడు సీసాల పూర్తి కోర్సు ధర రు. 30/- ఇంగ్లీషు లేదా హిందీలో ఉత్తరం వ్రాయండి. మరియు అడ్వాన్సుగా పోస్టేజి కోసం 10 రూపాయలు పంపండి. చిరునామా :

BIMLA AYURVED BHAWAN
P.o. Lal Bigha (NAWADA)

ఎప్పుడో పదిహేనేళ్ళ క్రిందట తను వంట చేసేదిగాని, ఈమధ్య కాలంలో కాఫీ కూడా తాను పెట్టుకోలేదు. రెండోవాడు సెలవలకి వస్తే ఎప్పుడైనా తను స్వీట్స్ చేసేది.

వాడు దేశం వదిలి వెళ్ళాక మరి తాను వంటింట్లోకి ప్రవేశించలేదు.

కాని ముగ్గురి మనుష్యులకు తాను వంట చేయలేదా ?

మధ్యాహ్నం అవుతుంటే ఆఫీసునుంచి గుమాస్తా వచ్చి కొన్ని పేపర్లమీద సంతకాలు పెట్టించుకొని వెళ్ళేడు.

పెన్షన్ రావటం కోసం మళ్ళీ బోలెడు తతంగం వుంది.

నిజమే రామారావు అన్నట్లు విశ్రాంతి ఎరుగని తనకు హఠాత్తుగా యింత టైం దొరికితే ఏం చేయాలో తెలియక సతమతమయిపోతోంది.

మర్నాడు ఉదయం విజయ లేచేసరికి కాఫీ చేసి యిచ్చింది.

విజయ నొచ్చుకుంటూ అంది :

"నీ వెందుకు అవస్థపడతావు మమ్మీ! లక్ష్మి తెచ్చేదిగా ? లేకపోతే నేనే చేసుకోనే దానిని" అంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయింది.

ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలని పిల్లలందరికీ తాను చిన్నతనం నుంచీ ట్రెయినింగ్ యిచ్చింది.

కాని ఈరోజు మాత్రం విజయ అన్న మాటలకి ఎక్కడో సన్నగా కలుక్కుమంది.

రామారావుకి వడ్డన చేసింది.

అతను నవ్వేడు. "గుడ్! ఇన్నాళ్ళకు పెళ్ళాం వడ్డిస్తుంటే తింటున్నాను. నిజంగా సుభద్రా! దాంపత్యంలో ఈ కంపేనియన్‌షిప్ వుంది చూశావూ- యిది ముసలితనానికే మరీ అవసరం. విజయ మెడిసిన్ పూర్తిచేసి లైఫ్‌లో సెటిలవగానే నేనూ ప్రాక్టీసు మానేస్తాను. సంపాదించింది యింక చాలు. హాయిగా కబుర్లు చెప్పుకొంటూ శేష జీవితాన్ని గడిపేద్దాం...."

సుభద్ర క్రమంగా యింట్లోవుండడానికి అడ్జెస్ట్ అవుతోంది.

లక్ష్మిచేత దగ్గరవుండి పనులు చెయించడం, తోట సంరక్షణ చేస్తూనూ రోజులు గడిపివేస్తోంది.

సుభద్రకి ఉద్యోగం నుంచి విశ్రాంతి దొరికాక చిత్రంగా కూతురిని పరిశీలించడంలో అలవాటు అయిపోయింది.

ఇన్నాళ్ళూ పెద్దగా పట్టించుకోకపోయినా విజయ డ్రస్సులు సుభద్రకి నచ్చడంలేదు.

ఎప్పుడూ మాక్సీలు, బెల్‌బాటమ్స్ తప్ప చీరెలు కట్టదు విజయ.

అదే విషయం భర్తతో అంటే పకపకా నవ్వేడు రామారావు.

"సుభద్రా! మాఅమ్మ కచ్చాపోసి ఏడు గజాలచీర కట్టుకొని, ముక్కుకి బేసరి పెట్టుకొని, కొండిసిగ చుట్టుకొనేది. నీ తరం వచ్చేసరికే ఆరుగజాల చీరలూ, చక్కటి ముడీ, ఒంటి పుడక ముక్కు పుడకా వచ్చేయి. తరానికీ, తరానికీ ఎప్పుడూ మార్పు వుంటుంది. ఆ మార్పుని మనం అంగీకరించాలి. తప్పదు...."

విజయకి నేషనల్ స్కాలర్‌షిప్పు వుంది. చదువులో ఎటువంటి లోటూలేదు.

అయినాసుభద్రకు విజయజీవితవిధానం నచ్చడంలేదు.

ఎప్పుడూ ఫ్రెండ్స్, సినిమాలూ, పిక్నిక్‌లూనా. చదివితే యిక రాత్రి అంతా కూర్చుని చదివేయటం.

రోజూ ఏ రోజు పాఠాలు ఆ రోజు చదువుకోలేనితానుటీచర్‌గావున్న రోజుల్లో క్లాసులో పిల్లలకిచెప్పేది.

మెడిసిన్ ఆఖరి సంవత్సరంలో వున్న కూతురికి తాను యిచ్చే సలహా మాత్రం ఏముంది?

ఎంత అభ్యుదయవాదంతో ఆలోచించినా విజయ తరం ఎక్కువ స్వేచ్ఛను అనుభవిస్తున్నారేమో ననిపించేది.

ఓ ఆదివారం విజయ తమతో టిఫిన్ తీసుకొంటూ వుంటే అంది సుభద్ర భర్తతో "మీ ఎడిషనల్ జడ్జిగారి అబ్బాయి ఎమ్.డి. కదా విజయకి ప్రయత్నిద్దామా?"

విజయ గట్టిగా నవ్వేసింది "డాడీ! మమ్మీకి రిటైరయ్యాకచాదస్తం పెరిగింది. పెళ్ళిళ్ళ పేరమ్మలా నాకు సంబంధాలు వెతకటం ఏమిటి? నాకు బదులుగా మీరు వరుడిని ప్రేమించి నాకు పెళ్ళి చేయనక్కరలేదు. నాకు నేను వెతుక్కుని నాకు నచ్చితే పెళ్ళి చేసుకొంటాను. ఈ పెళ్ళనేది కేవలం వ్యక్తిగతమైన సమస్య. ఇంకా తల్లీ, తండ్రీ చూసి, చుట్టాలూ పక్కాలూ విచారించి ఈ మేటర్‌ని కాంప్లికేట్ చేయాల్సిన రోజులు కావివి— అయినా నేనింకా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలి. ఇప్పుడిప్పుడే పెళ్ళీ అవీ అంటూ బాధ్యతల్లోయిరుక్కోవడం నాకిష్టంలేదు."

సుభద్ర మరి మాట్లాడలేదు.

విజయ వెళ్ళిపోయాక రామారావు కాస్త ఓదార్పుగా అన్నాడు :

"సుభద్రా! కొంచెం మన పెళ్ళి

రోజులు గుర్తు తెచ్చుకో! చదువుకొన్న పిల్లవనీ, శాఖ భేదమనీ మా అమ్మ నూతిలో దిగుతానంది. మీ అమ్మగారు విషం తాగుతానన్నారు. అందర్నీ కాదని మనం పెళ్ళి చేసుకొన్నాం. ఆ రోజున మనం మన తరంలో అభ్యుదయవాదులం. మనలాగానే మన పిల్లలకూ వ్యక్తిత్వం, స్వంత నిర్ణయాలూ వుంటాయి. మన అభిప్రాయాలు వాళ్ళమీద రుద్దటం మంచిది కాదు. వాళ్ళ మార్గాన్ని వాళ్ళనే ఎన్నుకోనీ!"

సుభద్ర మౌనంగా వుండిపోయింది.

ఆ రోజు విజయ గది సర్దుదామని కూర్చుంది సుభద్ర.

సాధారణంగా కూతురి గదిలోకి ఏనాడూ అడుగు పెట్టదు.

బొత్తిగా కాలక్షేపంలేక అన్ని గదులూ సర్ది, కిటికీ తెరలు మారుస్తూ విజయ గది కూడా సర్దసాగింది.

అలమారా నిండా వుత్తరాలే!

సంస్కారం అడ్డువచ్చి విప్పి చదవ లేదు గాని, ఆ నీలిరంగు కవర్లూ, సెంటు వాసనలూ ఆ లేఖలలోని సంగతులను వెల్లడి చేస్తూనే వున్నాయి.

హఠాత్తుగా సుభద్ర తేలు కుట్టినట్లు వులిక్కిపడింది.

అలమార్లో వున్న టాబ్లెట్స్‌ని చేతిలోనికి తీసుకొంది.

వాసు తర్వాత వెంటనే పిల్లలు వద్దనుకొని రెండేళ్ళ ఆ మాత్రలు తను వాడింది.

బుధ, గురు, శుక్రవారాల మాత్రలు వాడినట్లు వున్నాయి.

ఆ రోజు శనివారం.

సుభద్రకు అరికాళ్ళలోనుంచి వణుకు వచ్చింది. తనకు తెలిసి వున్నంతవరకూ విజయకి ఏ విధమైన గైనిక్ ట్రబుల్ కూడా లేదు. అయినా ఈ మాత్రలు విజయ వాడుతోంది.

అంతలో గది సర్దడం ఆపేసి బయటకు వచ్చేసింది.

మనస్సంతా కొలిమిలా భగభగ మండ సాగింది.


ఇదేరకమయిన ప్రగతి పథం?

నీతినీ, అవినీతినీ వేరుచేసే సన్నని సరిహద్దు రేఖను తుడిచివేసే యీ రకమైన అభ్యుదయమా యీ నవతరానికి కావలసింది?

మనస్సంతా సంక్షుభిత సాగరంలా అల్లకల్లోలం కాసాగింది.

భర్త రాకకోసం ఎన్నడూ ఎదురు చూడనంతటి ఆవేదనతో ఎదురు చూడ సాగింది సుభద్ర.


కలువండి ఇంకొక
'నడుము రేఖ' తగ్గించుకున్న విజేత




నేను మునుపు నాకున్న సన్నని నడుమును మరల పొందినాను.... నా నడుమును 8 సెం.మీ. తగ్గించుకొంటిని మరియు బరువు 5 కేజీలు 7 రోజులలో ఎట్టి ఆహార నియమాలు పాటించకుండ మరియు శ్రమ కలిగించే వ్యాయామాలు చేయకుండానే, అని జే. సి. తెలుపుచున్నారు.

**అతి సులభంగా**

శ్రమ కలిగించే వ్యాయామాలు చేయనక్కర లేదు, ఆహార నియమాలు పాటించనక్కర లేదు, రోజుకు కొన్ని నిమిషములు ప్రొద్దున్న కాని లేదా సాయంత్రం (టీ.వి. చూస్తున్న సమయంలో కూడా) మీకు వీలయినప్పుడు. దీని యొక్క ప్రభావములు మీ శరీరమందు గమనించగలరు.

**ఆశ్చర్యకరమైన ఫలితాలు**


మీ నడుము రేఖ అతిగా పెరిగి మిమ్మల్ని ముసలివారుగా కనుపింప చేస్తుందో ఆ రేఖను తగ్గించుటయందు ఈ సౌనా సిస్టమ్ ఉపయోగపడును లావెక్కి అనహ్యముగా వున్న క్రొవ్వును తగ్గించి, జీర్ణశక్తిని పెంచి, శరీరంలో వున్న నీరును తగ్గించి మీ ఆకలిని నియమితము గావించును మరియు మీ శక్తిని పెంచి ఆరోగ్యవంతులుగా చేయును మరియు మేము కచ్చితంగా చెప్పేదేమిటంటే మీరు 5 రోజులలో ఫలితాలు చూడగలుగుతారు...10 రోజులలో యవ్వనవంతులుగా కనుపిస్తారు.

**కఠినమైన పథ్యమునకు సెలవు చెప్పండి మీరు కోరింది తినండి (సరియైన తరహాకు చెందిన)**

సౌనా సిస్టమ్‌తో, మీరు మీకు నచ్చిన తిండి తినవచ్చు పథ్యము పాటించనక్కర లేదు. సరియైన ఆహారము తినండి, మీరు మీ సహజమైన బరువు పొందేవరకు (మీకు నచ్చిన "తినుబండారాలు" విడిచిపెట్టనవసరము లేదు) ఆ తరువాత సౌనా సిస్టమ్ వ్యాయామము రోజు చేసినట్లయితే అవి మిమ్మల్ని దృఢంగా, ఆరోగ్యంగా వుంచుటకు తోడ్పడుతాయి...రుజించే ఆహారం తగ్గించకుండ...పథ్యం లేకుండ

**ఫలితములు శాశ్వతం**

మీ యొక్క సహజమైన బరువు పొందిన పిదప మీకు వీలయినప్పుడు రోజు కొన్ని నిమిషములు ఈ వ్యాయామం చేసినట్లయితే...అది మిమ్మల్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచి మీ యొక్క "బరువు తగ్గుట, హెచ్చుట" అనే చక్రాన్ని విడిచి వేస్తుంది.



నడుము క్రొవ్వు మందాన్ని కొలిచే కొలత సాధనం
మీరు ఇంట్లో వాడి చూసే కూపన్ 10 రోజులలో నింపి పంపినట్లయితే

సౌనా సిస్టమ్‌తో మీ నడుము రేఖ మందాన్ని తగ్గించుట ఎ.బి.సి. అంత సులువు.




ఎ సౌనా సిస్టమ్‌తో రోజుకు 10 నిమిషముల చొప్పున ఈ సులువైన రెండు వ్యాయామములు చెయ్యండి.

బి వ్యాయామం చేసిన తరువాత 20 నిమిషాల వరకు సౌనా సిస్టమ్‌ను ధరించే ఉంచండి లేదా విశ్రమించండి చదువండి సంగీతం వినండి.

సి సౌనా సిస్టమ్‌ను తీసివేసి ఫలితములు పరీక్షించండి మీ నడుము రేఖ సన్నగా, చదునుగా దృఢంగా మారినట్లు గమనించగలరు. మరియు మొట్టమొదటిసారె మీ కొలత 3 సెం మీ. తగ్గవచ్చు.

Mail Order Sales Pvt. Ltd. (Order dept. SS-8 Tel)
15 Mathew Road Bombay 400 004.

దయచేసి 10 రోజులు ఇంట్లో వాడి చూసేందుకు నాకు సౌనా సిస్టమ్ పూర్తి కార్యక్రమము పంపండి దీని వలన ఈ సమయంలో నా నడుము 2-7 సెం. మీ. తగ్గాలి కానిచో నేను మీరు పంపిన వాటన్నింటినీ వెంటనే తక్షణ వాపసు చేసేందుకుగాను మీకు పంపించి వేస్తాను (పోస్టేజి మరియు రవాణా ఛార్జీలు మినహాయించి)

దయచేసి సరైన పెట్టెలో ☑ టిక్కు పెట్టండి

☐ రిజిస్టర్డ్ పోస్ట పార్సెల్ ద్వారా పంపండి. నేను రూ.107 (పోస్టేజి రవాణా చార్జీలకు అదనంగా రూ 8/-) చెక్/డ్రాఫ్ట్/ఇ.పి.ఓ/మనిఆర్డర్ ద్వారా నం....... తేది......... పంపుతున్నాను.

☐ వి.పి.పి. ద్వారా పంపండి. అందుకోగానే పోస్ట్‌మేన్‌కు రూ 115/- ఇవ్వగలవాడను.

AVP-21

పేరు............
చిరునామా............
సంతకం............

ముఖ్యమైన షాపులలో మరియు పైన ఇవ్వబడిన అడ్రస్‌లోని మా షోరూమ్ వద్ద లభించును.

# పెద్దోళ్ల తెలుగు పద్యం

హరి హయాయుధ రేఖలను గడల్ వేయించి
యలఘు ధారా రజ్జువుల బిగించి
జలదంబులను నీలి వల లెల్లెడల నిల్పి
వివిధ గర్జా వాద్యరవము గొలిపి
తేవమీఱగ తటిన్నటీ పంక్తి ప్రేరించి
కోపుగా మెఱుములు కొనగజేసి,
సరసుల కొక సొంపు సంధిల్లగావించి
పెక్కు దిక్కుల వారి పెంపు జేసి,
యలరె తొలకరి తటిపేరి యాటగాడు
మీటు వాటిల్ల వలరాచ మెచ్చువడసి
పథిక జనమానధనము లపార లీల
కొల్లలాడెను భువనంబు లుల్లసిల్ల

—అయ్యలరాజు రామభద్రకవి

అనుకున్న ప్రకారం సుగ్రీవుడికి ప్రమాదకరంగా వున్న వాలిని రాముడు చంపాడు. ఇంక సుగ్రీవుడు సీత జాడను తెలుసుకుని రాముడికి నివేదించవలసి వుంది. ఇంతలో వర్షాకాలం వచ్చింది. వర్షాకాలం ఇల్లు విడిచి వీధిలోకి వెళ్ళినా, తడుస్తూ ఇల్లు చేరుకునే పరిస్థితి తటస్థ పడుతూ వుంటుంది: ఇంక ఊళ్ళవెంట వెళ్ళి దిక్కు దిక్కులూ గాలించాలంటే.... చిక్కేకదా ! అందువల్ల వర్షాకాలం కాస్తా గడచిపోనీ.... అనుకుంటారు.

అదిగో .... ఆ సందర్భంలోనిదే యీ పద్యం. అయ్యలరాజు రామభద్ర కవి 'రామాయణాన్ని' క్లుప్తంగా, ప్రబంధ పద్ధతిలోనే 'రామాభ్యుదయం' పేరుతో రచించాడు.

మొన్న మొన్నటిదాకా జనపదాల్లో, నడివీధుల్లో దొమ్మరులు తమ విద్యను ప్రదర్శించేవారు. దాన్ని ప్రజలు 'దొమ్మరాట' అనేవాళ్ళు. ఆ దృశ్యం జ్ఞప్తిలో వుంది రామభద్రుడికి. 'తొలకరి' అలాంటి ఆటగాడుగా కనిపించాడు ఆయనకు. ఆటగాడితోపాటు అన్ని ఉపకరణాలూ అతికాయి. ఇంద్రధనుస్సు ఆటగాడు నాటిన గడ అయింది-మింటికీ, మంటికీ ధారలుగా కురిసేవర్షం ఆ గడను బిగించి కట్టే తాళ్ళయాయి. పట్టుతప్పి కిందబడినా ప్రమాదం కలక్కుండా కట్టిన నీలి వలల్లా వున్నాయి మేఘాలు. ఆట సమయంలో వాళ్ల ఉధృతంగా మోగించే ఢంకా ధ్వనుల్లా వున్నాయి వురుములు. మెరుపులు నాట్యంచేసే అమ్మాయిలు ! అటు ఆటచూసే సరసులకొక సొంపూ, యిటు నీటితో నిండటంవల్ల కొలకులకొక సొంపూ. "పెక్కు దిక్కులవారి పెంపుజేసి" అన్ని దిక్కులా నీటితో నింపి అని వర్షానికీ, అన్ని దిక్కులనుంచీ జనాన్ని ఆకర్షించి అని ఆటగాడిపరమైన అన్వయం !

ఆ ఆటగాడిలోని ఉత్సాహం, శక్తి, వేగం. యీ తొలకరిలో వున్నట్లు కవి గుర్తుకు తెచ్చుకోవడమే యిక్కడ గమనించవలసిన అంశం. సాహిత్యంలో దాన్నే "సద్యః స్ఫురణ" అంటారు.

—ప్రశంతి

కోర్టునుంచివచ్చిన రామారావు కొంచెం స్థిమితపడ్డాక డాబా మీదకు తీసుకొని వెళ్ళింది.

తను గమనించిన సంగతి, తన అనుమానాలనూ బయటపెట్టింది.

ఈసారి రామారావు నవ్వలేదు.

ఆ తండ్రి మొహంలోనూ నీలి నీడలు వ్యాపించాయి.

కొత్తగా వచ్చినఆత్మపరిశీలనతోఅంది సుభద్ర. "విజయలో ఈ విధమైన పరిణామం తల్లి ఉద్యోగస్థురాలవటంవలన ఏమో? కుటుంబంపట్ల నా బాధ్యత తిన్నగా నిర్వర్తించలేకపోవటమేమో?"

రామారావు అన్నాడు:

"అది నీ భ్రమ సుభద్రా ! పసివాళ్ళుగా వున్నప్పుడు నువ్వు పెద్దగా పిల్లలను వదిలివుండనే లేదు. స్కూల్లో వున్న అయిదారు గంటలూ తప్ప పిల్లల్ని ఒక్క క్షణం వదిలి వుండేదానివి కాదు. కొంత వరకే తల్లిదండ్రుల పెంపక ప్రభావం వుంటుంది. కొంత వయస్సు వచ్చాక పిల్లల వ్యక్తిత్వాలను తీర్చిదిద్దేవి- వాళ్ళ స్నేహితులూ, పరిసరాలూ సంఘంలో వస్తున్న మార్పుల ఛాయలూ వాళ్ళని ప్రభావితం చేస్తాయి. నువ్వు ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే వుండివున్నా లక్ష్మి చేస్తున్న సేవ వాళ్ళకి చేసే దానివి. అంతకంటె నీ ప్రభావం ఓ వయస్సుదాటేక వాళ్ళమీద వుండదు. ఇది ఈనాటి యువతను ప్రభావితం చేసే నూతనమైన మలుపు. అన్నిట్లోనూ స్వేచ్ఛ వీరికి కావాలి. అందుబాటులో వున్న వైద్య విధానాలలో ఏ బాధ్యతా వీరికి లేదు...."

సుభద్ర మౌనంగా వినసాగింది.

రామారావు తిరిగి అన్నాడు.

"అమ్మాయిలకూ, అబ్బాయిలకూ ఒకటే స్వేచ్ఛ ! ఈ స్వేచ్ఛా మనస్తత్వంలో పురకలు వేసే యువతరంవల్ల దేశం ఎలా అవుతుందీ అన్న విషయం వూహించడం మనవల్ల కాదు. మనం కేవలం ప్రేక్షకులం మాత్రమే !"

సుభద్ర రెండు కళ్ళూ నీటితో మిలమిల లాడేయి. "మన విజయనైనా మనం అదుపులో పెట్టుకోలేమా ?"

వేదనగా అన్నాడు రామారావు :

"మనవల్ల ఏమవుతుంది సుభద్రా ! ఇది ఈ నవతరం సృష్టిస్తున్న నూతన వ్యవస్థ. విజయ గదిలోకి ఈ రోజు

నువ్వు అడుగుపెట్టి వుండకపోతే నువ్వు ఈ సత్యాన్ని గమనించి వుండేదానివి కాదుకదా? మనం ఏమీ ఎరగనట్టు వుండటమే మనం చేయగలిగింది. కోర్టులో ప్రస్తుతం ఎన్ని విడాకుల కేసులువున్నాయో తెలుసా? భర్తను స్వయంగా ఎన్నుకుంటున్నారు. తిరిగి ఆ వ్యక్తితో చిన్న చిన్న విషయాలకే విభేదిస్తున్నారు. ఇదివరలో లాయర్లకు ఎంత సేపూ భూమి తగాదాలూ. ఆస్తిపంపకాలూ. దత్తతలూ. భరణాలూ. పరువునష్టాలూ యివే కేసులు. ఇక ముందు ముందు లాయర్లందరికీ విడాకుల కేసులూ, పిల్లల సంరక్షణ కోసం కీచులాటలూ, కాంపెన్సేషన్స్. ఈ కేసులే ఎక్కువ వుండేలా కనుపిస్తోంది."

క్రింద విజయ వచ్చినట్లు శబ్దం అయింది. "లక్ష్మీ! నా సూట్ కేస్ సర్దు. గంటలో వెళ్ళిపోవాలి. ఐ కేంపులో నన్ను అసిస్ట్ చేయమని మా ప్రొఫెసర్ అడిగారు రెండు రోజులు యింటికి రాను...."

గలగలా మాట్లాడుతున్న విజయ వాక్ప్రవాహం మౌనంగా కూర్చున్న ఆ దంపతులను తాకుతూనే వుంది.

సుభద్రా, రామారావు సావిట్లోకి వచ్చేరు. లక్ష్మి ముగ్గురికీ వేడికాఫీ తీసుకొని వచ్చింది.

"డాడీ! నాకు డబ్బు కావాలి."

రామారావు చిరునవ్వు నవ్వేడు.

"కమాన్ బేబీ! ఎంత కావాలో తీసుకో!"


తండ్రి పర్సులో నుంచి డబ్బు తీసుకొని బేగ్‌లో పెట్టుకొంది విజయ.

"మమ్మీ! సోమవారానికి కాని నేను తిరిగిరాను. ఇదుగో ఐకేంప్ జరిగేఅడ్రస్. ఇది ఫోన్ నంబర్."

తల్లికి కాగితం యిచ్చేసింది.

సుభద్ర వెళ్ళిపోతున్న కూతురివంకే నిశ్శబ్దంగా చూడసాగింది.

బేగ్ భుజాన వేసుకొని, సూట్ కేస్ చేతిలో పట్టుకొని బయటకు అడుగు వేసింది విజయ.




# HORSLEY HILLS SCHOOL

## HORSLEY HILLS P.O., CHITTOOR (Dist) A. P.

English Medium Residential School offers admi-ssion for boys and girls into Class I to VI for the academic year 1980-81. The School is Affiliated to the Council for the Indian School Certificate Examination New Delhi.

**For particulars please write to**

Mr. JUSTINE ANTONY **M.Sc., B.Ed.**

**PRINCIPAL.**

# తెల్ల మచ్చల వైద్యం

## వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్ మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత ఇది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు. ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. **BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)**

# "వనితా జ్యోతి" చదవండి!

# కావలెను

S.S.C. విద్యార్థులకు చక్కని అవకాశము Registered by Govt of A.P

1980 ఏప్రియల్‌లో S.S.C. పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులు వృధా కాకుండా ఉండుటకు అగ్రికల్చర్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఇచ్చి ఈ క్రింది ఉద్యోగములలో నియమించబడుదురు. స్త్రీలకు ప్రత్యేక హాస్టల్ కలదు. ఉచితం : భోజనము, పుస్తకములు, గ్రామసు. హాస్టలు, టైపు షార్టుహాండ్. స్త్రీలకు ఎంబ్రాయిడరీ అల్లికలు, కుట్టు పనులు టైలరింగ్ ఇవికాక ప్రతి ఒకరికీ రు.100 ఉపకార వేతనము ఇవ్వబడును. ఉద్యోగములు (1) Field Man (2) Field Asst. (3) Sub Asst. (4) Garden Supervisor (5) Sugarcane Inspector (6) Technical Assistant

7th Class Passed to S.S.C. Inter Degee Passed or Failed Postal ద్వారా కూడా శిక్షణ ఇవ్వబడును. మొత్తం ఖాళీలు : 180.. శిక్షణా కాలం : 2 నెలలు, వయస్సు : 15 నుండి 35 సం॥లవరకు జీతం స్కేలు: రూ. 350 నుండి 650 వరకు.

పై ఉద్యోగములు చేయుటకై శిక్షణ పొందు విద్యార్థిని విద్యార్థులు, అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన పది రోజులలోగా రు. 3 ఎం.ఓ. ద్వారా పంపి అప్లికేషన్ మరియు ప్రాస్‌పెక్టసును పొందవచ్చును.

**Principal, Sri Venkateswara Technical Agricultural Training College, Chilakaluripet, Guntur Dt.**